ప్రజాశక్తి
మంగళవారం 11 ఫిబ్రవరి, 2025
5
శ్రీకాకుళం

జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం

పొందూరు: జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ ఎ.వి.సుబ్బలక్ష్మి ఆదేశించారు. మండలంలోని రాపాక పంచాయతీలో చేపడుతున్న జల జీవన్ మిషన్ పనులను సోమవారం పరిశీలించారు. పంచాయతీ పరిధిలోని రాపాకలో రూ.1.16 కోట్లు, ఇల్లయ్యగారి పేటలో రూ.54 లక్షలు, వావిలపల్లిపేటలో రూ.54 లక్షలతో తాగునీటి పైప్‌లైను ఏర్పాటు చేసి ఇంటింటా తాగునీరును సరఫరా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఇ రాజు, కూటమి నాయకులు కండాపు శ్రీనివాసరావు, బలగ శంకర్ భాస్కరరావు, కొంచాడ చిన్నంనాయుడు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ పనులను పరిశీలిస్తున్న డిఇఇ సుబ్బలక్ష్మి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 22,493 మంది

- పోలింగ్ కేంద్రాలు 123
- తుది జాబితాను ప్రకటించిన ఆర్ఒ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సోమవారం ప్రకటించారు. ఈ మేరకు ఉత్తరాంధ్రలోని 5 జిల్లాల్లో కలిపి మొత్తం 22,493 మంది ఓటర్లు ఉన్నారు. సోమవారం వరకు ఓటర్లు నమోదు కావడానికి అవకాశం ఇవ్వడంతో 1300 మంది ఓటు కోసం కొత్తగా దరఖాస్తులు సమర్పించారు. వాటన్నింటినీ పరిశీలించి 938 మందిని అర్హులుగా నిర్ణయించారు. దీంతో ప్రారంభంలో 21,555 మందిగా ఉన్న ఓటర్ల సంఖ్య 22,493కి చేరింది. మొత్తం ఓటర్లలో పురుషులు 13, 508 మంది కాగా మహిళా ఓటర్లు 8985 మంది ఉన్నారు.

జిల్లాల వారీగా చూస్తే..

శ్రీకాకుళం జిల్లాలో 5035 మంది, విజయనగరంలో 5223 మంది, పార్వతీపురం మన్యం జిల్లాలో 1488 మంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1488 మంది, విశాఖపట్నం జిల్లాలో 5529 మంది, అనకాపల్లి జిల్లాలో 2825 మంది ఉన్నారు. ఐదు జిల్లాల్లో కలిపి 123 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. జిల్లాల వారీగా చూస్తే శ్రీకాకుళం జిల్లాలో 31, విజయనగరం జిల్లాలో 29, పార్వతీపురం మన్యం జిల్లాలో 15, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11, విశాఖపట్నం జిల్లాలో 13, అనకాపల్లి జిల్లాలో 24 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.

చివరి రోజు నామినేషన్ వేస్తున్న శివప్రసాద్

ముగిసిన నామినేషన్ల ఘట్టం

- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పది నామపత్రాల దాఖలు
- నేడు పరిశీలన
- 13 వరకూ ఉపసంహరణ గడువు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

ఈ నెల 27న జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ల సమర్పణ గడువు సోమవారంతో ముగిసింది. చివరిరోజైన సోమవారం పెదపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావులు నామినేషన్లు వేశారు. దీంతో మొత్తం నామినేషన్లు వేసిన వారి సంఖ్య పదికి చేరింది. నామినేషన్లు సమర్పించిన వారిలో యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి, ఎపిటిఎఫ్ బలపరిచిన పాకలపాటి రఘువర్మ, పిఆర్‌టియు బలపరిచిన గాదె శ్రీనివాసులు నాయుడుతో పాటు కోసూరు రాధాకృష్ణ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి, నూకల సూర్యప్రకాష్, రాయల సత్యనారాయణ, పోతల దుర్గారావు, పెదపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావు ఉన్నారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఈ నెల 13తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఆరోజు నాటికి పోటీలో ఎంతమంది ఉన్నారనేది స్పష్టంకానుంది. ఈ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికల అధికారిగా విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ వ్యవహరిస్తున్నారు.

పుట్టెడు దు:ఖంలోనూ

అవయవదానం

- బాలుడు బ్రెయిన్‌డెడ్
- 'జీవన్‌దాన్'కు ముందుకొచ్చిన తల్లిదండ్రులు

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

జబ్బు పడిన తమ చిన్నారిని బతికించుకునేందుకు ఆ తల్లిదండ్రులు చేయని ప్రయత్నం లేదు. ఎలాగైనా కాపాడుకోవాలని అన్ని ఆస్పత్రులకూ వెళ్లారు. వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో చివరకు ఆ బాలుడు బ్రెయిన్‌డెడ్ అయ్యాడు. అవయవాలు దానం చేస్తే మరో నలుగురికి ప్రాణం పోస్తాయని వైద్యులు చెప్పిన మాటలతో ఆ తల్లిదండ్రులు పుట్టెడు దు:ఖంలోనూ 'జీవన్‌దాన్'కు అంగీకరించి మానవత్వం చాటుకున్నారు.

సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలసకు చెందిన వాతాడ చిరంజీవులు, రోజా కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. వారికి దుర్గాప్రసాద్, యువంత్ ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు వాతాడ యువంత్ ఆరో తరగతి చదువుతున్నాడు. గత నెల 29వ తేదీన పుట్టినరోజు కావడంతో ఎంతో సరదాగా, ఆనందంగా పుట్టినరోజును జరుపుకోవాలని అనుకున్నారు. ఉదయాన్నే అకస్మాత్తుగా గొంతు నొప్పి ఎక్కువ కావడంతో ఒక ప్రైవేట్ వైద్యుని వద్దకు తీసుకెళ్లారు. తగ్గకపోవడంతో మరో డాక్టర్‌ను సంప్రదించగా కాల్షియం తక్కువగా ఉందని, శ్రీకాకుళం తీసుకెళ్లాలని సూచించారు. దీంతో వారు డే నైట్ జంక్షన్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి మరింత విషమించడంతో విశాఖపట్నంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్యం ఎక్కువగా క్షీణించడంతో సిపిఆర్ చేశారు. కొన్ని పరీక్షలు చేసిన తర్వాత రోగాన్ని నిర్ధారించారు. కొన్ని రోజుల తర్వాత రాగోలులోని జెమ్స్‌కు తీసుకొచ్చారు. ఆరోగ్యం మరింత క్షీణించి సోమవారం బాలుడు బ్రెయిన్‌డెడ్ అయ్యాడు. జెమ్స్ వైద్యులు తల్లిదండ్రులకు విషయం చెప్పి అవయవదానంపై అవగాహన కల్పించారు. దీంతో వారు తమ చిన్నారి అవయవాలను ఇచ్చేందుకు అంగీకరించారు. తమ బాబు మరో నలుగురి ప్రాణాలు కాపాడుతున్నందుకు గర్విస్తున్నామని, వారి రూపంలో బాబు బతుకుతాడని అనుకుంటున్నామని తల్లిదండ్రులు కన్నీరు పెడుతూ చెప్పారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

బూర్జ : సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - కొత్తూరు, బూర్జ

భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు, 'మీకోసం'లో వస్తున్న ఫిర్యాదులకు సత్వరం పరిష్కారం చూపాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కొత్తూరు, బూర్జ మండలాల్లో టెక్కలి, శ్రీకాకుళం డివిజన్ స్థాయి అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు ఇవ్వని వారూ ఏమైనా సమస్యలుంటే తహశీల్దార్ కార్యాలయంలో గానీ, సచివాలయంలో గానీ సర్వే నంబర్లతో సహా సరైన ఆధారాలతో దరఖాస్తు చేస్తే వాటిని పరిశీలించి 15 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల్లో సరైన ఆధారాల్లేని దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయన్నారు. భూ సమస్యలకు సంబంధించి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలన్నారు. 40 ఫిర్యాదులు ఉంటే తహశీల్దార్ స్వయంగా వెళ్లి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వంద కంటే ఎక్కువ ఫిర్యాదులు ఉంటే, ఆర్‌డిఒ గానీ జాయింట్ కలెక్టర్ గానీ వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతారని చెప్పారు. జిల్లాలో 67 గ్రామాల్లో భూ సమస్యలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ల్యాండ్ బ్యాంకులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జనన, మరణ, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను గడువు తేదీలోగా మంజూరు చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఆర్‌డిఒలు కృష్ణమూర్తి, సాయి ప్రత్యూష, టెక్కలి, శ్రీకాకుళం డివిజన్ల తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలపై నిషేధం పక్కాగా అమలు

శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావు

మాట్లాడుతున్న కమిషనర్ ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించామని, క్షేత్రస్థాయిలో ఉద్యోగులు దీన్ని పకడ్బందీగా అమలు చేయాలని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.వి.వి.డి ప్రసాదరావు ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో వార్డు సచివాలయ ఉద్యోగులతో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్‌లో పెద్దఎత్తున డ్రైవ్ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వారిపై అపరాధ రుసుం వసూలు చేయాలన్నారు. మరోవైపు సరుకుల కొనుగోలు కోసం మార్కెట్‌కు వచ్చే వారు తప్పనిసరిగా చేతి గుడ్డ సంచులు తీసుకొచ్చేలా అవగాహన పెంచాలన్నారు. వినియోగదారులు ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే వారికి ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల వచ్చే అనర్థాలను తెలిపాలన్నారు. లేకుంటే వారి నుంచి అపరాధ రుసుం విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను తడి, పొడిగా వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఇప్పటికే హోం కంపోస్టు తయారీపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి డస్ట్ బిన్స్ పంపిణీ చేశామన్నారు. వాటిలో తడి చెత్తతో ఇంటి వద్దే కంపోస్టింగ్ చేసుకునేలా చూడాలన్నారు. రోడ్లపై చెత్త పాయబోయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనివల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. నగరంలో ఇంటి పన్ను, వ్యాపార సంస్థల పన్ను, సైన్ బోర్డుల పన్ను, వెకెంట్ ల్యాండ్ టాక్స్ బకాయిలపై ప్రత్యేక దృష్టిసారించాలని సిబ్బందిని ఆదేశించారు. మార్చి 31వ తేదీ లోగా శతశాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పి.సుధీర్ కుమార్, సహాయ కమిషనర్, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ఎమ్మెల్యే రమణమూర్తి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి - పోలాకి

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ముద్దాడ దమయంతి అధ్యక్షతన సోమవారం మండల సమావేశం నిర్వహించారు. ముందుగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అవార్డులు పొందిన ఎంపిడిఒ జి.రవికుమార్, ఎపిఎం రాజారావులకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. పోలాకి సర్పంచ్ మజ్జి రమణమ్మ మాట్లాడుతూ పోలాకి కేంద్రంలో చెత్త చేయడానికి స్థలం లేదని, ఈ విషయంపై అధికారులకు తెలియజేసినా సమస్య పరిష్కారం కాలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. రహిమాన్‌పురం సర్పంచ్ సనసల సోమేశ్వరరావు మాట్లాడుతూ తమ పంచాయతీలో త్రీ ఫేస్ విద్యుత్ లైన్ తిత్లీ తుపాను సమయంలో పాడైందని, వీటివల్ల సాగునీరు అందించే బోర్లు పనిచేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కొత్తరేవు, జడూరు, తలసముద్రం, బొద్దాం, పోలాకి, ఎస్.ఎల్.పురం సర్పంచ్‌లు పలు సమస్యలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే వేసవికి తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. మండలంలో 80 సిసి రోడ్లు, అనుసంధానం రోడ్డు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, వైస్ ఎంపిపిలు కలగదండ తాతారావు, కోట అప్పారావు, ఎంపిడిఒ జి.రవికుమార్, సూపరింటెండెంట్ సూర్యప్రకాష్, ఇఒపిఆర్‌డి పద్మావతి పాల్గొన్నారు.

ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు

జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య

మాట్లాడుతున్న డిఇఒ తిరుమల చైతన్య

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సమయాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రణాళికాబద్ధంగా చదవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య విద్యార్థులకు సూచించారు. నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని జిల్లాలో ఆరు నుంచి పదో తరగతి వరకూ చదువుతున్న 1.50 లక్షల మంది విద్యార్థులు తిలకించే ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.. పరీక్షల ముందు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపడం, వారిలో భయాన్ని పోగొట్టేందుకు ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవరస భరితం... నాటక రంగం

అలరించిన పరిషత్ నాటిక పోటీలు

ఇంద్రప్రస్థం నాటికలో ఓ సన్నివేశం

ప్రజాశక్తి - కవిటి

కళల కాణాచి, శోభాయమానమైన పచ్చని ప్రకృతితో ఉద్యానవనంలా అలరారుతున్న ఉద్దానం ప్రాంతంలో పరిషత్ నాటిక పోటీలు నవరసభరితంగా జరిగాయి. మండలంలోని బొరివంకలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బల్లెడ అనసూయమ్మ స్మారక ఆహ్వానిత ఉభయ తెలుగు రాష్ట్రాల పరిషత్ నాటక పోటీలు ఆద్యంతం ఆహ్లాదకరంగా సోమవారంతో ముగిశాయి. నేటి తరానికి పరిచయం లేని నాటక రంగాన్ని వారికి పరిచయం చేసిన పరిషత్ బృందం తమ ప్రయత్నంలో విజయవంతమైంది. కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజైన సోమవారం రాత్రి అభినయ ఆర్ట్స్ గుంటూరు వారు ప్రదర్శించిన ఇంద్రప్రస్థం, సౌజన్య కళా స్రవంతి ఉత్తరాంధ్ర వారు ప్రదర్శించిన దేవరాగం నాటికలు ఆద్యంతం అలరించాయి. చివరిగా శర్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం బొరివంక వారు తమ 50వ ప్రదర్శనగా కొత్త పరిమళం నాటిక న భూతో న భవిష్యత్ అనేలా సాగింది. ముఖ్యంగా సమాజంలోని అసమానతలు, అన్యాయాలు సామాజిక రుగ్మతలను కళ్లకు కట్టినట్టు చూపించిన ఈ నాటిక ప్రదర్శనలకు ఆహుతులు మంత్రముగ్ధులయ్యారు. ఇంతటి బృహత్ కార్యక్రమాన్ని తన భుజస్కందాలపై వేసుకొని నడిపించిన కళింగసీమ కళాపీఠం అధ్యక్షుడు బల్లెడ లక్ష్మణమూర్తి మాస్టారు, బొరివంకకు చెందిన పరిషత్ కార్యనిర్వాహక వర్గం, కళాభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సఫలీకృతులయ్యారు.

ఆఫ్‌షోర్ పూర్తికి చర్యలు

వంశధార ఎస్ఇ పి.వెంకట తిరుపతిరావు

ప్రజాశక్తి - పలాస

ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని వంశధార ప్రాజెక్టు ఎస్ఇ పి.వెంకట తిరుపతిరావు అన్నారు. మండలంలోని రేగులపాడు వద్ద నిర్మాణంలో ఉన్న ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను అధికారులు, నీటిసంఘాల నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, నిర్వాసితులకు పరిహారం తదితర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 45 శాతం పనులు పూర్తి చేసినట్లు ఇఇ శేఖర్‌బాబు తెలిపారు. మెళియాపుట్టి మండలం చాపర నుంచి పలాస మండలం రేగులపాడు వరకు 13.5 కిలోమీటర్ల వరద కాలువ నిర్మాణం చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 6.9 కిలోమీటర్ల మేర పూర్తి చేశామన్నారు. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు ఉన్నాయని, అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. రేగులపాడు నిర్వాసితులకు గతంలో ఇచ్చిన వారికే మళ్లీ నష్టపరిహారం చెల్లించడమైందని, వారి నుంచి డబ్బులు రికవరీ చేయాల్సి ఉందన్నారు. కొంతమంది నిర్వాసితులకు ఇంకా స్థలం కేటాయించాల్సి ఉందన్నారు. అనంతరం ఎస్ఇ మాట్లాడుతూ ఆఫ్‌షోర్ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి నివేదికను తనకు అందించాలని ఆదేశించారు. ఆఫ్‌షోర్‌ను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఆ దిశగా అధికారులూ పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా పనిచేయాలన్నారు. అనంతరం ఎస్ఇని నీటిసంఘం నాయకులు సత్కరించారు. వచ్చే ఖరీఫ్ నాటికి శివారు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు డిఇలు కె.నవీన్, వి.సుధాకర్, ఎఇలు రాజశేఖర్, మీనాక్షి, నీటిసంఘం డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షులు గొనప నిరంజన్, నీటిసంఘాల అధ్యక్షులు వరిశ తారకేశ్వరరావు, శిష్టు మురళీకృష్ణ, ఎస్.విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మ్యాపును పరిశీలిస్తున్న వంశధార ఎస్ఇ వెంకట తిరుపతిరావు

విద్యార్థికి మాత్ర వేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

అల్బెండాజోల్ మాత్రలు వేసుకోవాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - కొత్తూరు

పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని మెట్టూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలను సోమవారం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నుంచి 19 ఏళ్ల లోపు విద్యార్థులందరూ ఒక అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలన్నారు. ఈ మాత్రల వల్ల ఏవిధమైన ఇబ్బందులు ఉండవని, ఒకవేళ ఏవైనా ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా పాఠశాలకు రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో 4.47 లక్షల మంది పిల్లలు ఉన్నారని, వారందరూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండలు ఎక్కువగా ఉంటాయని అందరూ తరచూ మంచినీరు తాగాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కృష్ణమూర్తి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి టి.వి బాలమురళీకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్ఒ మేరీ కేథరిన్, ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి వెంకట్, డిపిఎంఒ వాన సురేష్, పిహెచ్‌సి వైద్యాధికారులు, ప్రోగ్రాం మేనేజర్ డి.అప్పలనాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయనగరం అదనపు సీనియరు సివిలు జడ్జివారి కోర్టులో
IA : 307/2021 OS : 31/2021

Between:
Karrothu Nirmala and others
......Plaintiffs/Petitioners
And :
Karrothu Venku Naidu and others
....Defendants/Respondents

Notice to D-14/R-14, D-21/R-21

D-14/R-14) Sanchana Pradeep, S/o Vasudeva Rao, D.No.13-9-79/2, Manguvari Thota, Opp. Kamakshamma Temple, Near ZPH Office, Srikakulam.

D-15/R-15) Samanthula Sireesha, W/o Sambana Pradeep, D.No.13-9-79/2, Manguvari Thota, Opp. Kamakshamma Temple, Near ZPH Office, Srikakulam.

పై నెంబరులో అనేకసార్లు పైకోర్టువారి నుండి మీకు నోటీసులు పంపినా మీరు తీసుకోనందున సదరు పిటిషను/దావా మీకు నోటీసు నిమిత్తం తే 4-3-2025దీకి వాయిదా వేసిరి. సదరు దావా/పిటిషనులో మీకు ఆక్షేపణలున్న ఎడల **తే 4-3-2025దీన ఉదయం 10-30 గం॥లకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు దావా/పిటిషను మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
J.Bheemasena Rao
Advocate for Plaintiffs/Petitioners,
Vizianagaram,
Cell: 9441053628

మహారాజు శ్రీ సివిల్ జడ్జ్ (సీనియర్) డివిజన్ టెక్కలి వారి కోర్టులో
HMOP. 22/2024

Between:- పాల మన్మధరావు .... పిటిషినర్
And:- **పాల జయమ్మ మరియు ఇంకొకరు**
....రెస్పాండెంట్స్

To,
R-1: పాల జయమ్మ, W/o పాల మన్మధరావు, D/o రుంకు బోడన్న, రామకృష్ణాపురం గ్రామం, కొత్తపల్లి పోస్టు, సారవకోట మండలం, శ్రీకాకుళం జిల్లా.

పై నెంబర్ కేసులో పిటిషనర్ మీ నుంచి (పాల జయమ్మ) నుండి విడాకులు కోరుతూ U/Sec 13(1) (ia) (ib) of Hindu Marriage Act ప్రకారం శ్రీ టెక్కలి సివిల్ జడ్జి (సీనియర్) డివిజన్ నందు పై నెంబరు పిటీషన్ దాఖలు చేసినందున HMOP:22/2024 గా పిటిషన్ నెంబర్ అయి ఉన్నది. శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం నోటీసు జారీ చేసియున్నారు. సదరు పిటిషన్ **తే 21-02-2025దిన ఉ॥ 10:30 ని॥లకు వాయిదా అయి ఉన్నది.** అదినమున మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున పై పిటిషన్ తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

// By court order //

పి. సాయిరాజు
న్యాయవాది,
టెక్కలి,
టెక్కలి,
తేది: 11-02-2025 సెల్: 9885942150

IN THE HONOURABLE COURT OF THE 1ST ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM
I.A:133/2019 in I.A:109/2019 in O.S: 67/2016

Between:-
Izatuddin, S/o M.L.Papa Saheb Mohammedan and others
......Petitioners / Plaintiffs
And :-
Nadar Khan, S/o late Abdulla Mohammedan and others
......Respondents/Defendants

To
R-4: Ajiza Khatoon D/o late Abdul Khan wife of Tajuddin Baba, aged 52 years,resident of Teacher colony, Jeypore Town, Koraput District, Orissa State.
R-12: Dantuluri Venkata Rama Raju, S/o late Lakshminarasimha Raju, hindu, aged 88 years, cultivation, resident of Budhavrampeta alias Duppalavalasa Village, Thotapalem road, Etcherla Mandal, Srikakulam District.

It is to inform you that the above matter stands posted to on 13-02-2025 for your appearance. Hence you have to appear before the Honourable court on **13-02-2025 at about 10.30 AM** as in person or through an advocate without fail,otherwise the matter will be decided in your absence

// By order of the Honourable court//

BARATAM NAGESWARA RAO
ADVOCATE FOR PLAINTIFFS
SRIKAKULAM, CELL NO: 9391380645

IN THE HON'BLE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM
A.S. No. 61/2023

Between :-
Rokhiya Begam (Died)
Jafar Ghori and others
.....Appellants/Plaintiffs
And:-
Andaluri Sundaramma and others
......Respondents/Defendants

NOTICE

To,
R-3: Andaluri Tarangini, D/o late Jaganmohana Rao, aged 37 years, student and household duties, r/o D.No.7-13-4/C, New Colony, Srikakulam Town, PO, Municipality & Dist.
R-9: Kinthada Gowri, D/o late Gunnayya, w/o Kinthada Srinivasa Kumar, aged 50 years, household duties, r/o rest -do-.

Please take notice that the above named appellants have preferred the above appeal AS 61/2023 against the decree and judgement passed in OS.120/2013 dated 30-06-2023 on the file of 2nd Additional Dist Judge, Srikakulam and the appeal stands posted to **17-02-2025 for your appearance on that day at 10.30 AM** and you shall attend in person or through an advocate and to represent your case by filing your pleadings etc., before that court at that time, failing which the matter will be heard and determined in your absence ex-parte, as per law.

// By order of the court //

CHAMALLA NARSIMHA MURTY
ADVOCATE, SRIKAKULAM,
MOBILE: 9440344929.

మాట్లాడుతున్న జడ్జి ప్రసన్నలత

వికలాంగులను గుర్తించాలి

కోటబొమ్మాళి: మండలంలో ఒక్క గ్రామాన్నీ విడిచిపెట్టకుండా ఆయా గ్రామాల్లోని వికలాంగులను గుర్తించి ఆ వివరాలను ఏ రోజుకారోజు మండల న్యాయ సేవా సంఘానికి అందించాలని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత ఆదేశించారు. కోర్టు ఆవరణలో న్యాయవాదులతో, పారాలీగల్ వాలంటీర్లతో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతో, ఎఎన్ఎంలతో, ఆశా కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 10 నుంచి నుంచి 24 వరకు కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు మండలాల్లో గల అన్ని గ్రామాల్లో వికలాంగులు, మానసిక రుగ్మతలు కలిగిన బాలబాలికలను గుర్తించాలన్నారు. వారికి అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? ఏమైనా సహాయ సహకారాలు అవసరమా? అనే విషయంపై ఇంటింటికీ వివరాలు సేకరించాలన్నారు.

రేషన్ బియ్యం విక్రయం నేరం

కవిటి: రేషన్ బియ్యం విక్రయించినా, కొనుగోలు చేసిన చట్టరీత్యా నేరమని సిఎస్‌డిటి కె.సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని జగతిలో రేషన్ షాపులను సోమవారం తనిఖీ చేశారు. షాపుల్లో స్టాకు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ తనిఖీల్లో భాగంగా ఆదివారం రాత్రి కొజ్జిరియా జంక్షన్ వద్ద 70 బస్తాల రేషన్ బియ్యం (3380 కేజీలు) పట్టుకొని బండిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ రూ.1,53,790 లక్షలని పేర్కొన్నారు. రేషన్ కార్డుల లబ్ధిదారులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం కేజీ బియ్యానికి రూ.45.50లు వెచ్చిస్తుంటే వినియోగదారులు రూ.15, 20 అమ్ముకోవడం శోచనీయమన్నారు. ప్రజలకు మంచి ఆహారం అందించే ప్రయత్నంలో ఎన్నో పోషకాలు కలిగిన ఫోర్టిఫైయిడ్ బియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా లబ్ధిదారులు రేషన్ బియ్యం విక్రయాలపై తమకు సమాచారం అందించాలని కోరారు.

కేంద్ర బడ్జెట్‌పై జాతీయ వెబినార్

శ్రీకాకుళం అర్బన్: స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో సోమవారం కేంద్ర బడ్జెట్‌పై జాతీయ వెబినార్‌ను అర్థశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2025-26 మధ్యతరగతి ప్రజలకు, నిర్ణీత ఆదాయ వర్గాల ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. విజ్ఞాన్ డిఎండు యూనివర్సిటీకి చెందిన ఫార్మర్ రిజిస్టర్ డాక్టర్ ఎ.లీలామోహన్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ వికసిత్ భారత్ 2047కి నాంది పలుకుతుందన్నారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ డాక్టర్ జెట్టి పాండు రంగారావు, అర్థశాస్త్ర విభాగాధిపతి టి.ఆదిలక్ష్మి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకర్ నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న అజయ్‌కుమార్

వ్యవసాయశాఖ కార్యాలయాన్ని అభివృద్ధి చేయాలి

పలాస: వ్యవసాయశాఖ కార్యాలయాన్ని అభివృద్ధి చేయాలని రైతు సంఘ నాయకులు తెప్పల అజయ్ కుమార్, తమ్మినాన భాస్కరరావులు కోరారు. ఆర్‌డిఒ జి.వెంకటేష్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా ఏళ్లుగా వ్యవసాయశాఖ కార్యాలయం పట్టణ నడిబొడ్డున ఉందని, ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. ఈ భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ఉందన్నారు. ఆ కార్యాలయంలో అధికారులు విధులు నిర్వహించేందుకు, రైతులు వెళ్లేందుకు భయాందోళన చెందుతున్నారన్నారు. కార్యాలయం చుట్టూ రక్షణ గోడ లేదని, కార్యాలయ స్థలం అన్యాక్రాంతం గురయ్యే పరిస్థితి ఉందని వివరించారు. తక్షణమే నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని కోరారు. వీరితో పాటు రైతు సంఘ నాయకులు కె.బాలాజీ, కె.హేమసూధనబీ డి.రామకృష్ణ, డి.ప్రసాదరావు, కె.తాతయ్య పాల్గొన్నారు.

స్పీకర్ మాటలను వెనక్కి తీసుకోవాలి

పలాస: శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గిరిజనులను కించపరిచే విధంగా ఆడిన మాటలను తక్షణమే వెనుక్కి తీసుకోవాలని గిరిజన సంఘాల జిల్లా జెఎసి అధ్యక్షుడు సవర రాంబాబు డిమాండ్ చేశారు. కాశీబుగ్గలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు వజ్రాయుధమైన 1/70 యాక్టు నిర్వీర్యం చేసేందుకు చూస్తున్నారని అన్నారు. అవసరమైతే గిరిజన యాక్టలను పటిష్టం చేయాలే తప్ప గిరిజనులను కించపరిచే విధంగా మాట్లాడం దారుణమన్నారు. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి వారితో పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రోత్సాహం అందించాలన్నారు. టూరిజం ప్రాంతాల్లో గిరిజనులతో స్టాల్స్, హోటళ్లు పెట్టించే ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు మంగళ, బుధవారాలు బంద్ నిర్వహస్తున్నామని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్ర రాజు, జగ్గారావు, వి.భాగ్యారావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

పలాస : జిల్లాలోని రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని రైస్ మిలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు బోయిన రమేష్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శాసనపురి మురళీకృష్ణ, రైస్ మిల్లర్ల సంఘం నాయకులు తంగుడు నాగేశ్వరరావు, చైతన్య ప్రభు, రమేష్, వారణాసి కాంతారావు, సూర్యనారాయణ, విక్రం పాల్గొన్నారు.

వైసిపి మండల అధ్యక్షునిగా జానకిరెడ్డి

మందస: మందస మండల వైసిపి అధ్యక్షునిగా జానకిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాశీబుగ్గ ప్రగతి భవన్‌లో సోమవారం మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కార్యకర్తలతో, నాయకులతో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో మందస మండల మాజీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, జిల్లా సెక్రటరీ బత్తిన హెమేశ్వరరావు, మందస ఎంపిపి డొక్కరి దానయ్య పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి, వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు.

కెపి స్పందన చేయూత

సంతబొమ్మాళి: మండలంలోని బడేకుప్పన్నపేట కార్యస్థానంగా పని చేస్తున్న కెపి స్పందన ఫౌండేషన్ చేయూతనందించింది. మలగాం పంచాయతీ సూరాడవానిపేటకు చెక్క కామమ్మ చెందిన పెరాలసిస్, మానసిక వికలాంగతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న కెపి స్పందన ఫౌండేషన్ సభ్యులు కామమ్మ కుటుంబానికి రూ.50 వేలు, టెంకూరుకు చెందిన దుర్ర మదన్‌కుమార్‌కు రూ. 5వేలు సోమవారం అందజేశారు. సభ్యులు షణ్ముఖరావు, భూషణరెడ్డి పాల్గొన్నారు.

మల్లన్న తలపాగా ఊరేగింపు

లావేరు: మండల కేంద్రం లావేరులో సోమవారం శ్రీశైలం మల్లిఖార్జున స్వామి తలపాగాను తిరువీధుల్లో ఊరేగించారు. లావేరు గ్రామానికి చెందిన కాసిన వెంకటరమణ, సవరరాజు సోదరులు ప్రతీ ఏడాది తమ గృహంలో మగ్గంపై బట్టను నేసి మహాశివరాత్రి పర్వదినం నాటికి శ్రీశైలం మల్లిఖార్జున స్వామికి తలపాగాను అందిస్తారు. తలపాగా సోమవారం నాటికి నేత పూర్తి కావడంతో సమీపంలోని శివాలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం తిరువీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మాజీ ఎఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, లంకలపల్లి ఆనంద్, దామోదరరావు, కొనపల రామారావు, ఉప్పు వీర్రాజు, రాజేశ్వరరావు, చేనేత కార్మికుల కుటుంబాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా డీవార్మింగ్ డే

శ్రీకాకుళం అర్బన్ : డీవార్మింగ్ మాత్రలు అందజేస్తున్న హారికా ప్రసాద్

సరుబుజ్జిలి: మండల కేంద్రంలోని శ్రీ వెంకట సాయి ప్రైవేట్ స్కూల్‌లో నులి పురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నులి పురుగుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ ఎం.పావని, మండల విద్యాశాఖాధికారి డి.బాలరాజు పాఠశాల హెచ్‌ఎం బి.పురుషోత్తమరావు విద్యార్థులతో మాత్రలను మింగించారు. అలాగే మండలంలోని 21 పంచాయతీల్లో ఉన్న ప్రతి పాఠశాలలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీకాకుళం అర్బన్: బాల్యంలో రక్తహీనత రావడానికి నులి పురుగులు ప్రధాన కారణమని, వాటిని నిర్మూలించడానికి డీవార్మింగ్ మాత్రలు వేసుకోవడం తప్పనిసరని లయన్స్ క్లబ్ హర్షవల్లి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ విభాగం చైర్మన్ కె.హారికప్రసాద్ అన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని బాకర్ సాహెబ్‌పేట మున్సిపల్ పాఠశాలలో డీవార్మింగ్ మాత్రలను విదార్థులచే మింగించారు. కార్యక్రమంలో ప్రివెంటివ్ మెడిసిన్ చైర్మన్ డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, పార్వతీశ్వరరావు, తరలి, హర్షవల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వావిలపల్లి జగన్నాథనాయుడు, జోన్ చైర్‌పర్సన్ కరణం శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలోని కింతలి, తాడివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో సుమారు 11,659 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసినట్లు సోమవారం వైద్యాధికారులు రమేష్ నాయుడు, నవీన్, శివశంకర్‌లు తెలిపారు. కింతలి పిహెచ్‌సి పరిధిలో 3,809 మందికి, తాడివలస పిహెచ్‌సి పరిధిలో 7,850 మందికి నులిపురుగుల నివారణ మాత్రలను అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, వైద్య సిబ్బంది, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలాకి : పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీ వార్మింగ్ డే నిర్వహణను జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీకాంత్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. మండలంలోని 65 విద్యాసంస్థల్లో, 69 అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

మెళియాపుట్టి : మండలంలోని చాపర ఉన్నత పాఠశాలలో డీ వార్మింగ్ డే నిర్వహణను ఎంపిడిఒ నరసింహప్రసాద్ పండా, ఎంఇఒలు ఎస్.దేవేందరరావు, ఎం.పద్మనాభరావులు పరిశీలించారు. మండలంలో 7008 మంది విద్యార్థులకు నులిపురుగు మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి పి.హేమంత, లక్ష్మి పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : పాతటెక్కలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె.వినయ్ కుమార్ నులిపురుగుల నివారణా మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డి.వాహిని, ప్రియాంక, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖరరావు, ఇఒ సన్యాసిరాజు, ఎఎన్ఎం గౌరీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కవిటి: నులిపురుగుల నివారణతో బాలబాలికల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, రాజపురం పిహెచ్‌సి వైద్యులు శశిధర్, ఎంఇఒ ధనుంజయ మజ్జి అన్నారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కవిటి కొత్తూరు ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాల, ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రగడపుట్టుగ ఎంపియుపి పాఠశాలల్లో రాజపురం పిహెచ్‌సి సిబ్బంది నులి పురుగుల నివారణకు మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇఒ వీరభద్రస్వామి, ప్రధానోపాధ్యాయులు బి.మల్లేశ్వరరావు, బి.వరలక్ష్మి, ఎం.అనీల్, రాజపురం వైద్య సిబ్బంది అభిమన్యు సోయి, ఆశాకార్యకర్త జయలక్ష్మి, పి.సంతోష్ పాల్గొన్నారు.

ఆమదాలవలస : విద్యార్థినితో మాత్రలను మింగిస్తున్న ఎంపిడిఒ పావని

టెక్కలి : మండలంలోని నర్సింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నులి పురుగుల నివారణ మాత్రలను కె.కొత్తూరు, లింగాలవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు దుంపల ఇంద్రజ, పవన్‌తేజ వేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సూరిబాబు, అప్పారావు, బుడుమూరు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పట్టణంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో నులి పురుగుల నివారణ మాత్రలను చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి విద్యార్థులకు వేయించారు. కార్యక్రమంలో మేనేజర్ కె.సి.పూరి, ఉపాధ్యాయులు సురేఖ, పద్మజ, శాంతి, జయలక్ష్మి, ఆశాకార్యకర్తలు కె.రామలక్ష్మి, ఎస్.సరోజ తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం : కెజిబివిలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను ఎంపిడిఒ చంద్రకుమారి, గంగువాడ పిహెచ్‌సి వైద్యులు కాయ పూర్ణిమలు వేశారు.

కోటబొమ్మాళి: మండలంలోని కెజిబివి, బాలురు జిల్లా పరిషత్, బాలికల పాఠశాల, నలంద, బ్లూమింగ్‌బడ్స్ ప్రయివేటు పాఠశాలల్లో నులి పురుగు మాత్రలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎల్.వి.ప్రతాప్, వైద్యాధికారులు అమృత, నితీష్ పాల్గొన్నారు.

పలాస : మండలంలోని రెంటికోట, అల్లుకోలు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇన్‌ఛార్జి డిప్యూటీ డిఇఒ విలియం, ఎంపిడిఒ వసంతరావు నులి పురుగుల నివారణా మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒలు సిహెచ్.శ్రీనివాసరావు, సిహెచ్.సత్యం, వైద్యాధికారులు సునీల్‌కుమార్, ఆర్.అంజలి పాల్గొన్నారు.

కంచిలి: స్థానిక విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులకు ఎంపిడిఒ తిరుమలరావు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎస్.శివరాంప్రసాద్, కంచిలి వైద్యాధికారి టి.హరిబాబు, పాఠశాల కరస్పాండెంట్ ఆదినారాయణ, ప్రిన్సిపాల్ ఉమా పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణం వద్దు... బైపాస్ ముద్దు

ప్రజాశక్తి- రణస్థలం

మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ నిర్మాణం వద్దు - బైపాస్ ముద్దు అని జె.ఆర్.పురం గ్రామ ప్రజల తరుపున జాతీయ రహదారి ఫ్లై ఓవర్ నిర్మాణ వ్యతిరేక కమిటీ సభ్యులు సోమవారం తహశీల్దార్ కార్యాలయ సూపరింటిండెంట్ మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఆనంతరం స్థానిక విలేకరులతో మాజీ ఎంపిపి డిజిఎం ఆనందరావు, అల్లు యుగంధర్, పచ్చిగుళ్ల సాయిరాం, ఇడదాసుల తిరుపతిరాజు, పిన్నింటి సత్యంనాయుడు తదితర కమిటీ సభ్యులు మాట్లాడుతూ జె.ఆర్.పురం వద్ద జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణం వద్దని వినతిపత్రాలు తహశీల్దార్, సంబంధిత హైవే అధికారులకు పలుమార్లు అందించడం జరిగిందన్నారు. భవిష్యత్ అవసరాల కోసం, గ్రామాభివృద్ధి కోసం ప్రత్యమ్నయంగా బైపాస్ నిర్మాణం చేపట్టాలని కోరారు. మండలంలో జె.ఆర్.పురం గుండా జాతీయ రహదారి సంస్థ ఆరులైన్ల ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని గత కొన్నేళ్లుగా వ్యతిరేకిస్తున్నామని గ్రామ శాశ్వత అభివృద్ధి కోసం, గ్రామం వెలుపల నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రత్యమ్నయ మార్గాన్ని సూచించామని ఈ మేరకు గతంలో స్థల సేకరణ, నోటిఫికేషన్, పరిహారం ప్రకటన, గజిట్ నోటిఫికేషన్ వంటి ప్రక్రియలు పూర్తి చేశారని, పరిహారం చెల్లించే సమయంలో ఈ ప్రతిపాదనను విరమించుకొని తమ గ్రామాభివృద్ధికి ఎన్‌హెచ్‌ఎఐ ఉన్నతాధికారులు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు.

సూపరింటెండెంట్‌కి వినతిపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

భవిష్యత్‌లో దీనిని ఎనిమిది లైన్ల రోడ్డుగా విస్తరించాల్సి ఉంది. ఇదే జరిగితే ఇప్పుడు ప్రతిపాదించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఉపయోగపడదన్నారు. నెల రోజుల క్రితం ప్రస్తుతం ఉన్న ఎన్‌హెచ్ 16కి సమాంతరంగా విశాఖపట్నం నుంచి ఖరగ్‌పూర్ వరకు సుమారు 745 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి కార్యాలయం నుంచి ప్రకటన వెలువడిందన్నారు. ఇప్పుడున్న ఆరులైన్ల రోడ్డును ఎనిమిది లైన్లు రోడ్డుగా విస్తరించాలన్నా, కొత్త ప్రతిపాదన ప్రకారం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం జరిగినా జె.ఆర్.పురం వద్ద నిర్మించనున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిరుపయోగం కానుందని తెలిపారు. సంబంధిత ఉన్నాతాధికారులు ఇప్పటికైనా అభ్యర్థన వినాలని, గ్రామ శాశ్వత అభివృద్ధి కోసం విన్నవించు కుంటున్న బైపాస్ నిర్మాణం చేపట్టాలని, ఫ్లై ఓవర్ నిర్మాణం నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

గుర్తింపుకార్డుతో సేవలు సులభతరం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

భూమి ఉన్న ప్రతి రైతుకూ 14 అంకెలతో కూడిన గుర్తింపు కార్డు ప్రభుత్వం అందజేస్తుందని, దీనిద్వారా వ్యవసాయ సేవలను సులభతరం అవుతుందని ఎఒ ఎస్.దానకర్ణుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్డు ద్వారా పారదర్శకంగా మరింత అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్డు వల్ల ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఉపయోగపడతాయన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలు, రాయితీపై వ్యవసాయ పరికరాలు, సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యంపై రాయితీలు, పంట రుణాలు, పెట్టుబడి సాయం పథకాలు నేరుగా పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు. రైతులు ఆధార్ నంబరు, దానికి అనుసంధానం చేసే ఫోన్ నంబరు, భూమి రికార్డులు, పాస్ పుస్తకాలు తీసుకుని రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని కలిసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

కోటబొమ్మాళి: రైతులు వారివారి గ్రామంలో గల రైతు సేవా కేంద్రాలను సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాల లబ్ధికోసం భూమి ఉన్న ప్రతి రైతూ ఈ గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకుంటే వారు రైతుకు 11 అంకెలతో కూడిన ఒక నంబరు ఇస్తారని సూచించారు. దీని కోసం రైతు ఆధార్ నంబరు, ఆధార్ అనుసంధారిక ఫోన్ నంబరు, భూమి రికార్డులు, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకెళ్లాలని సూచించారు.

ఆటో డ్రైవర్ల ఆందోళన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం వాహనాలు ఫిట్నెస్ కోసం ఎచ్చెర్లకు తరలించడంపై ఆటో డ్రైవర్లు సోమవారం రవాణాశాఖ కార్యాలయ వద్ద ఆందోళన చేపట్టారు. ఇచ్ఛాపురం నుంచి 150 కిలో మీటర్లు దూరంలో ఉన్న ఎచ్చెర్ల రవాణాశాఖ కార్యాలయానికి వెళ్లమని చెప్పడం దారుణమన్నారు. నిబంధనల ప్రకారం ఆటోలకు 60 కిలో మీటర్లు వరకే పర్మిట్ ఉందన్నారు. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, మందస మండలాలకు సంబంధించి వేలాది వాహనాలు ఉన్నాయని అన్నారు. గత 25 ఏళ్లుగా వాహనాల ఫిట్నెస్ ఇచ్ఛాపురం రవాణాశాఖ కార్యాలయంలోనే చేయించుకుంటున్నామని అన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ఉత్తర్వులు వల్ల ఇచ్ఛాపురం నుంచి ఎచ్చెర్ల వరకు వెళ్లి రావాలంటే చాలా సమస్యలు ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన జిఒను సడలించి ఇచ్ఛాపురం రవాణాశాఖ కార్యాలయంలో ఫిట్నెస్‌కు అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం ఇచ్ఛాపురం రవాణాశాఖ అధికారి గోవిందరాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రతినిధులు బి.మోహన్‌రెడ్డి, పి.హరికుమార్, ఎర్రయ్యరెడ్డి, దుర్యోధన, ఈశ్వరరెడ్డి, తిరుమల, మ్యాక్స్ వాహనాలు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ఆటో డ్రైవర్లు

నేడు అరసవల్లి హుండీల లెక్కింపు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలోని హుండీల ఆదాయాన్ని మంగళ వారం ఆలయ ప్రాంగణంలోని అనివేటి మండపంలో లెక్కించనున్నట్టు ఆలయ ఇఒ యర్రంశెట్టి భద్రాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, గ్రామస్తుల సమక్షంలో హుండీలను తెరవనున్నట్టు తెలిపారు. రథసప్తమి వేడుకల ముగింపు అనంతరం హుండీ ఆదాయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఈప్రక్రియలో పాల్గొంటారని తెలిపారు.

ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ తప్పనిసరి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న వివిధ వ్యాపార సంస్థలు 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను గతంలో పొందిన ట్రేడ్ లైసెన్సలను రెన్యువల్ చేసుకోవాలని కమిషనర్ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. రెన్యువల్ గడువు ఈనెల 28 వరకు ఉంటుందని, నిర్దేశించిన గడువు నాటికి రెన్యువల్ చేసుకునేందుకు నిర్ణీత రుసుం చెల్లించాలన్నారు. గడువు ముగిసిన తర్వాత అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఆయన వ్యాపారులకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

28లోగా జీవన ధ్రువపత్రాల సమర్పణ

ఆమదాలవలస : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత పెన్షనర్లు అందరూ ఫిబ్రవరి 28లోగా ఎస్‌టిఒ కార్యాలయంలోగాని, నెట్ సెంటర్‌లోగాని, మొబైల్‌లోగాని లైఫ్ సర్టిఫికెట్స్ వెంటనే సమర్పించాలని ఎస్‌టిఒ ఎస్.సువర్ణరాజు తెలియజేశారు. లైఫ్ సర్టిఫికెట్స్ ఇప్పటివరకు అందజేయ నటువంటి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత పెన్షనర్లు అందరూ వెంటనే అందజేయాలని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన పెన్షనర్లు పెన్షనర్స్ సంఘ నాయకులకుగాని, ఎస్‌టిఒ కార్యాలయానికిగాని తెలియజేస్తే ఎస్‌టిఒ కార్యాలయ సిబ్బంది పెన్షనర్ల ఇంటికి వచ్చి లైఫ్ సర్టిఫికెట్స్ అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని పెన్షనర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పెన్షనర్స్ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురవరపు సిమ్మినాయుడు, బొడ్డేపల్లి జనార్ధనరావు, గౌరవాధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు, కోశాధికారి హెచ్‌వి సత్యనారాయణ కోరారు.

దరఖాస్తులకు ఆహ్వానం

పాతపట్నం: ఎపి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వి.అర్చన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఈనెల 7 నుంచి ప్రారంభమై దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియ మార్చి 6 వరకు కొనసాగుతుందని అన్నారు. http://apbragcet.apcfss.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 6నఉదయం 10 నుంచి 12 వరకు, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి అదే రోజున 2 నుంచి సాయంత్రం 4.30 గంటలు వరకు పరీక్ష ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. 5వ తరగతిలో 80, ఇంటర్మీడియట్‌లో 80 సీట్లు ఉన్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు కార్యాలయ సిబ్బంది 8096613777, 9573705525 సెల్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్లపై చర్యలు తీసుకోవాలి

టెక్కలి: ఎనీవేర్ పద్ధతిలో అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన టెక్కలి, కోటబొమ్మాళి మండలాల సబ్ రిజిస్ట్రార్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వినతిపత్రాలను విడుదల చేశారు. మండలంలోని చింతలగార రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 8/2లో ఉన్న రెండెకరాల భూమి రిజిస్ట్రేషన్‌లో అవకతవకలు చోటు చేసుకున్నాయని అన్నారు. టెక్కలి, కోటబొమ్మాళి రిజిస్ట్రార్లు పథకం ప్రకారం వీటిని ఎనీవేర్ పద్ధతిలో రిజిస్రేషన్ చేయించడంలోని ఆంతర్యం ఎమిటని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఆర్.ఎల్ పురంలో 'సంకల్పం'

పాతపట్నం: ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ లావణ్య సూచించారు. ఆర్.ఎల్.పురంలో సంకల్పం కార్యక్రమంలో భాగంగా సోమవారం అవగాహన కల్పించి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల నుంచి ఫోన్లు వస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు.

జల్ జీవన్ మిషన్ అమల్లో విఫలం

ప్రజాశక్తి- పాతపట్నం

వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన జలజీవన్ మిషన్ పథకం అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఒక ప్రకటనలో ఆరోపించారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు మాజీ సిఎం జగన్ ఈ పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గృహానికీ స్వచ్ఛమైన, సురక్షిత తాగునీరు అందజేయడానికి 360 పనులకు జగన్ ప్రభుత్వం రూ.62 కోట్లు మంజూరు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం త్వరితగతిన జల్‌జీవన్ మిషన్ పనులు పూర్తి చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

విజేతలకు అభినందనలు

ఇచ్ఛాపురం : బయాలజీ టీచర్స్ ఫోరం ఆధ్వర్యాన శ్రీకాకుళంలో ఆదివారం జిల్లా స్థాయి టాలెంట్ టెస్టు పోటీలు నిర్వహించారు. ఇందులో ఒడియా విభాగంలో ఒడియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అంజలి బెహరా, హరిప్రియ బెహరా, అశ్విని బెహరా టీమ్‌లు రెండో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.రామారావు విద్యార్థులకు సోమవారం అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయులు భాస్కరపాడి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లావేరు: ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం బయాలజీ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించిన పరీక్షలో లావేరు మండలంలోని తామాడ ఆదర్శ పాఠశాలకు చెందిన హరీత, చరిష్మా, శ్రీ కరుణలు ప్రథమస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ జి.డానియల్, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్ వెంకటరావు పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు.



లావేరు : విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

రాష్ట్రస్థాయి కరాటేలో దీపిక ప్రతిభ

కాంస్య పతకం సాధించిన దీపిక

కోటబొమ్మాళి: విజయ ంంంంంవాడ చెన్నుపాటి రామ కొట్టాము మున్సిపాల్ స్టేడియంలో ఈనెల 9న నిర్వహించిన 26వ రాష్ట్ర కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మండలం ఉప్పరపేటకు చెందిన చెన్నంశెట్టి దీపిక 30 కేజీల కరాటే విభాగంలో (కటా)లో కాంస్య పతకం దక్కించుకుంది. ఈమె శ్రీకాకుళం జిల్లా నుంచి విక్టరీ పోటోకాన్ కరాటే అసోషియేషన్ ఢూ ఇండియాకు చెందిన మాస్టర్ గౌతమ్‌కుమార్ వద్ద శిక్షణ తీసుకుంటుంది. విఎస్‌కెఎఐ పౌండర్ కె.మల్లికార్జునగౌడ్, కళింగ కోమటి అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, జిల్లా రైస్‌మిల్లర్ల అధ్యక్షుడు బోయిన రమేష్, కోరాడ గోవిందరావు అభినందించారు.

సజావుగా ఇంటర్ ప్రాక్టికల్స్

టెక్కలి : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు సోమవారం సజావుగా సాగాయి. జంబ్లింగ్ విధానం కాకుండా ఏ కాలేజీ మేరకు ఆయా కళాశాలల్లోనే సొంత సెంటర్లు కేటాయించారు. టెక్కలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బిఎస్‌జెఆర్, మదర్ థెరిసా, ఎస్‌విఆర్‌కె కళాశాలల్లో ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు చీఫ్ సూపరిఅటెండెంట్లుగా వ్యవహరించారు. ప్రాక్టికల్స్ పరిశీలనకు ఇతర కళాశాలల నుంచి అధ్యాపకులు పరిశీలించారు.

'పది' ప్రీ ఫైనల్...

పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా సజావుగానే సాగాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.45 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు ఆయా మండల విద్యాశాఖ కార్యాలయం నుంచి పాఠశాలలకు సరఫరా అయ్యాయి. ఏ రోజు ఆ రోజు పరీక్ష పేపర్లు ఆయా రోజునే ఇచ్చేందుకు మండల విద్యాశాఖాధికారులు నిర్ణయం తీసుకున్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజన్లు

సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యత కల్పించాలి

టెక్కలి రూరల్: ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ జిల్లా ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యత కల్పించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు కోరారు. ఈ మేరకు ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే సీనియర్ సిటిజన్లకు ర్యాంప్ సౌకర్యం, మందులు ఇచ్చిన ప్రదేశంలోను, రిజిస్ట్రేషన్ సమయంలోను, తదితర విషయాలపై ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘ నిర్వాహకులు దనుంజయ రావు, బొడ్డ అయ్యబాబు, ప్రధాన హరిశ్చంద్రరావు, చిట్టెన్న, మోహనరావు, రామారావు పాల్గొన్నారు.

అందుబాటులో స్టెమీ ఇంజెక్షన్లు

ప్రజాశక్తి- సోంపేట

డాక్టర్ బాలకృష్ణ

గుండెపోటు గురైన వ్యక్తులకు అత్యవసరమైన స్థితి ఇంజెక్షన్లు బారువ ప్రభుత్వాస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి కె.బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గుండె పోటుకు గురైన వ్యక్తులకు అత్యవసరంగా అందించే స్టేమి ఇంజిక్షన్లతో మేలు చేకూరుతుందన్నారు. ఛాతినొప్పి, గుండె దడ, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు తలచినప్పుడు వెంటనే 108కి ఫోన్ చేసి సమీప ప్రభుత్వాస్పత్రిలో చేరాలని సూచించారు.

లక్షాలను పూర్తి చేయాలి

పలాస: ప్రభుత్వం ఇస్తున్న సర్వేల లక్ష్యాలను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు సచివాలయం ఉద్యోగులకు అదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో సచివాలయం అడ్మిన్లతో, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ రకాల సర్వేలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పూర్తి స్థాయిలో వార్డులపై దృష్టిసారించాలన్నారు. ట్రేడ్ లైసెన్స్, ఇంటి పన్నులను త్వరతగతిన వసూలు చేయాలన్నారు.

చినబాడాం విద్యార్థుల ప్రతిభ

పలాస: మండల స్థాయి గణిత విజ్ఞానం క్విజ్ పోటీలో జూనియర్ విభాగంలో చిన్నబడం విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారని ప్రధానోపాధ్యాయులు సిహెచ్.ఉషారాణి తెలిపారు. చిక్కోలు గణిత వేదిక ఆధ్వర్యాన నిర్వహించిన దశాబ్ద ఉత్సవాలు సందర్భంగా ఈ పోటీలు నిర్వహించారని అన్నారు. 6,7 తరగతులకు చెందిన విద్యార్థులు పాల్గొనగా ప్రథమ స్థానం హైస్కూలు, ద్వితీయ స్థానం బొడ్డపాడు, తృతీయ స్థానం కాశీబుగ్గ హైస్కూల్ విద్యార్థులు సాధించారన్నారు. చిన్నబడాం టీమ్ నుంచి జొన్నకోట సిద్దార్థ్, కోమల్, విశాల్, గగన సింధులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవిందరాజు, ఎన్.షణ్ముఖరావు, ఎస్.జయలక్ష్మి, బి.షణ్ముఖరావు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి గ్రిగ్స్ పోటీల్లో శైలజ ప్రతిభ

సోంపేట: మండలంలోని బేసిరామచంద్రపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శాసనపురి శైలజ జిల్లాస్థాయి గ్రిగ్స్ పోటీల్లో ప్రతిభ చూపింది. షాట్‌పుట్, డిస్కస్ త్రో విభాగాల్లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. లాంగ్ జంప్ పోటీల్లో నాలుగో స్థానంలో నిలిచింది. అలాగే పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ఎస్.శ్రీకాంత్ 1500 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచాడు. వీరిని, ఫిజికల్ డైరెక్టర్ పద్మావతిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో సైతం విశేష ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

కంచిలి: మండలంలోని జాడుపూడిలో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎంపిడిఒ వి.తిరుమలరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులు రూ.7.2 లక్షలతో 180 మీటర్ల రహదారి నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్.ఈశ్వరరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జి.కృష్ణవేణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.